17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 14 ఏప్రిల్ 2024 పేజీలు 8

## బీఆర్ఎస్ కార్యకర్తలు

# సైనికుల్లా పని చేయాలి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలని మాజీ మంత్రి , మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్ నివాసంలో అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్‌గుప్త ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరైనారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ... రెవంత్‌రెడ్డి గత ఎన్నికల్లో అబద్ధపు మిగతా 2లో

- మాజీ మంత్రి , ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం
- ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎవ్వరి అయ్యకు బయపడను, జవహర్‌నగర్ అంటేనే నాగుండెకాయ
- అధికారం ఉన్న లేకున్నా ప్రజా సేవా చేస్తా
- పార్టీలో కష్టపడే వారికి రానున్న ఎన్నికల్లో బిఫామ్‌లు



## బిఆర్ఎస్‌తోనే

# ప్రజా సంక్షేమం

**మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, బిఆర్ఎస్ తోనే ప్రజాసంక్షేమం సాధ్యమని, మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు పేర్కొన్నారు. శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా బాలాజీనగర్ డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్‌ని గెలిపించుకుందామని అన్నారు. మిగతా 2లో

## పార్టీని నిలబెట్టిన కార్యకర్తలను

# కాపాడుకుంటా

**టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఏళ్ల తరబడి పని చేస్తున్న నిజమైన కార్యకర్తలను కాపాడుకుంటామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని టి.పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన ప్రచారాలు, బూత్‌కమిటీల ఏర్పాటు తదితర విషయాలపై నియోజకవర్గంలోని డివిజన్‌ల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులతో శనివారం వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు యాష్కి మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా చాలా మంది కార్యకర్తలు పార్టీని కాపాడేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. వారందరికి పార్టీ తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈనెల 16న కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి అభ్యర్ది పట్నం సునీత మహేందర్‌రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గంలో మిగతా 2లో

**మైనంపల్లి హన్మంతరావు**



## నాయకత్వం కలిగిన సునీత మహేందర్ రెడ్డిని

# భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మంచి నాయకత్వం కలిగిన సునీత మహేందర్ రెడ్డిని పార్లమెంట్ ఎన్ని కల్లో భారీ మెజారిటీతో గెలిపిం చుకుందామని మైనంపల్లి హన్మం తరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శని వారం కేజీఆర్ కన్వెన్షన్ మిగతా 2లో

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : మనీషా రెడ్డి

- సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని మనీషారెడ్డి విజ్ఞప్తి
- కూకట్‌పల్లి నిజాంపేటలో విస్తృత ప్రచారం





డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి, తన తల్లి సునీతా మహేంధర్ రెడ్డి గెలువు కోసం కూతురు మనీషారెడ్డి విస్తృఎత ప్రచారం చేశారు. శనివారం కుత్బుల్లాపూర్ పరిధిలోని నిజాంపేట లో తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తన తల్లి సునితమ్మను గెలిపించాలని ఓటర్ల ను కోరారు. అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృఎద్ధి సాధ్యమని అన్నారు. ఆరు గ్యారెంటీలు అందాలంటే ఎంపీగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మనీషారెడ్డి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. తల్లి కోసం కూతురు పడుతున్న తపన చూసి ఓటర్లు జేజేలు కొడుతున్నారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహ కులు నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి ,సాంబశివరావు గారు, సురేష్ రెడ్డి, శ్రీనివాస్, ప్రశాంత్, . దర్మారెడ్డి,వేణుగోపాల్ రాజ్, రాంబాబు,సుబ్బారావు, శ్రీదేవి, భక్తమాల,కృాఎష్ణమూర్తి, వి ఎస్ వి శాస్త్రి ,బ్రహ్మయ్య అంబీర్ లేక్ వాకర్ మెంబర్స్ మరియు చుట్టుపక్కల అపార్ట్మెంట్స్ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



**మొదటి పేజి తరువాయి :**హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఏఒక్కటి ఇంతరవకు పూర్తిగా నెరవేరలేదని, ప్రస్తుతం ఎంపీ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలలకే జవహర్‌నగర్‌ను చూస్తుంటే బాదనిపిస్తుందన్నారు. పేదల ఇండ్లను కూల్చివేస్తూ రోడ్‌పాలు చేస్తూన్నారని, ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదన్నారు. డివైడర్‌లో ఉన్న చెట్లన్ని నీళ్లు లేక ఎండిపోతున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు. తాను ఎవ్వరి అయ్యకు బయపడే వ్యక్తిని కానని, జవహర్‌నగర్ కార్పోరేషన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకవచ్చి మంచి పట్టణంగా తయారుచేశానని తెలిపారు. అధికారంలో ఉన్న లేకున్నా జవహర్‌నగర్ అంటే తన గుండెఖాయలాంటిదని, ఈప్రాంత ప్రజలకు ఎల్లప్పుడు సేవా చేస్తూనే ఉంటానని పేర్కోన్నారు. పార్టీకి అండగా ఉంటారని నమ్మి బిఫాం ఇచ్చి కార్పోరేటర్లుగా గెలిపిస్తే పార్టీని మోసం చేశారని మండిపడ్డారు. ఎవరు అధైర్యపడవద్దని పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ మారిన కార్పోరేటర్లకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసే కార్యకర్తలకు రానున్న ఎన్నికల్లో బిఫామ్‌లు అందజేస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్టానం ప్రకటించిన మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గడప గడపకు తీసుకెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు తెలియజెయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. ఈసందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టారని గుర్తుచేశారు. కొడంగల్‌లో ప్రజలు ఒడగొట్టితే మల్కాజ్‌గిరికి వచ్చి మాయమాటలతో ఎంపీగా గెలిచిన రెవంత్‌రెడ్డి జవహర్‌నగర్‌కు ఎనాడు రాలేదని, ఈప్రాంత ప్రజల బాధలను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. రెవంత్‌రెడ్డికి ఓటు వేసి మోసపోయామన్నారు. తాండురులో ఉండే సునిత మహేందర్‌రెడ్డి, హుజురాబాద్‌కు చెందిన ఈటల రాజేందర్‌లు ఎప్పుడైన మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో తిరిగి ప్రజల సమస్యలను పరిష్కరించని వారికి ఓటు అడిగే హక్కు లేదన్నారు. స్థానికంగా ఉంటూ ఎల్లప్పుడు ప్రజలమధ్యే ఉంటున్న తనను ఆశ్వీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారి మేజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కొండల్‌ముదిరాజ్ నివాసంలో టీ విందులో పాల్గోన్నారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు మునిగాల సతీష్‌కుమార్, గండి రాంచందర్, మేక లలితయాదవ్ ,కోఆప్షన్ సభ్యురాలు శోభరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జాహంగీర్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి, నాయకులు మేకల అయ్యప్ప, డాక్టర్ ఆలూరి రాజశేఖర్,మన్నె శేఖర్‌బాబు,నర్సింలు, పిన్నోజు సుధాకర్‌చారి, బండి నవీన్‌గౌడ్, సాదిక్, కోనేరు భాస్కర్, బండకింది ప్రసాద్‌గౌడ్, మూల సోమయ్యగౌడ్, ప్రకాష్, వెంకట్‌నర్సయ్య, నర్సింహ, సిద్దులు, నర్ర మహేష్, మతిన్, హైమద్, ఖాసీం, కొమురయ్య, జక్కుల భాస్కర్, భూమా ఫౌల్, ముక్కర సతీష్, నరేష్, దిలీప్, కేతమ్మ, సంధ్య, రషీదాబేగం, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

**మొదటి పేజి తరువాయి :**ఎన్నోవేల కోట్ల రూపాయలతో బిఆర్ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టారన్నారు. శాంతిభద్రతలు విషయంలో అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ కంట్రోల్ రూమ్, ఎక్కడికి అక్కడ ఫ్లైఓవర్లు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ తో పాటు సిసి రోడ్లు, పార్కులు ఇంకా ఎంతో అభివృఎద్ధి చేశారని చెప్పారు. అంతేకాకుండా మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని అన్నారు. చేసిన అభివృఎద్ధికి మనం ఓట్లు వేసి బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజారిటీ ఇద్దామని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, పాతూరి గోపి, పవన్, డాక్టర్ వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పార్టీని నిలబెట్టిన కార్యకర్తలను కాపాడుకుంటా

**మొదటి పేజి తరువాయి :**రోజంతా ప్రచారం చేయనున్నారని, అందుకు తగ్గట్లుగా డివిజన్‌లలో ప్రచార ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో పాటు రాహుల్‌గాంధీ చేతుల మీదుగా విడుదల చేసిన జాతీయ మెనిఫెస్టోను ప్రజలకు వివరించి పార్టీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. డివిజన్ల వారిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రచారాలు చేస్తామని బూత్ కమిటీల ఎంపికను త్వరలో చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టి పిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ప్రచార కమిటి కో కన్వీనర్ ప్రకాష్‌గౌడ్, ఎస్వీ కృష్ణ ప్రసాద్, చలకాని వెంకట్, లింగాల నాగేశ్వర్‌రావు, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, సురేందర్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, లింగాల కిషోర్‌గౌడ్, శశిధర్‌రెడ్డి, మంజులారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మయాదవ్, ఉమాశ్రీనివాస్, నాయకులు నేలపాటి రామారావు, దేరంగుల కృష్ణ, స్వర్ణమాధవి, రమేష్‌నాయక్, అనసూయ, వసంత, రాజేశ్వరి, విజయ భాస్కర్‌రెడ్డి, శోభారాణి, దేవిరెడ్డి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వం కలిగిన సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



**మొదటి పేజి తరువాయి :**హాల్ లో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ఆద్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆయా డివిజన్ల కార్పొరేటర్ల సమన్వయంతో వివిధ పార్టీల సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు దాదావు వెయ్యి మందికి పైగా భారీ సంఖ్యలో అతిథుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం వుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మైనంపల్లి హన్మంతరావు, రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ బండ్రు శోభారాణి, టీపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు, ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తూ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలన, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువునకు అందరూ కృాఎషి చేయాలన్నారు. అందుకు మనమందరం కృాఎషి చేయాలని తెలియజేశారు. ★పార్లమెంట్ ఎన్నికల అనంతరం నాయకులు, కార్యకర్తల పనితీరును బట్టి కమిటీలు ఏర్పాటు.. ★మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజికవర్గం స్థాయిలో ప్రస్తుతం ఎటువంటి పార్టీ జెనరల్ బాడీ కమిటీలు, అనుబంధ కమిటీలు వేయకూడదని, ఒకవేళ వేసినా అవి చెల్లుబాటు కావని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం నాయకులు, కార్యకర్తల పనితీరును బట్టి కమిటీలు ఏర్పాటు చేస్తామని పార్లమెంట్ ఇన్చార్జి మైనంపల్లి హన్మంతరావు తెలియజేశారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతీ బూత్ స్థాయి సమన్వయ కమిటీలు త్వరలోనే వేస్తామని, ఆ కమిటీల ఆధ్వర్యంలోనే ఎన్నికల్లోకి వెళ్ళడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, కోలన్ వీరేందర్ రెడ్డి, జి.శ్రీనివాస్ యాదవ్, ప్రసన్న జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు వాణి స్టీఫెన్ పాల్, ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, బి బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ మహిళా జెనరల్ సెక్రెటరీ రఫియా బేగం, సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, ఆశి మల్లేష్, తలారి సాయి ముదిరాజ్, సురేందర్ కుమార్ యాదవ్, మహేందర్, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న కేసీఆర్

దుండిగల్ మేజర్ న్యూస్ : లోక్సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేవెళ్ల వేదికగా ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు. ఈ సభ ద్వారా కేసీఆర్ పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహాన్ని నింపనున్నారు. ప్రధాన కూడళ్లు, రహదారుల వెంట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పలువురు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. శనివారం చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభకు వెళ్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు శంభీపూర్ టోల్ గేట్ వద్ద వందలాది మంది పార్టీ శ్రేణులతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు ప్రచార వ్యూహానికి ప్రణాళికలు రచిస్తున్నారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన పథకాలపై మరోసారి ప్రజలకు వివరిస్తూ, పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అంత సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు.



## క్యాటరింగ్ బాయ్స్ సప్లయర్ ముసుగులో
## అమాయకులను వేధిస్తున్న నిందితుడిని అరెస్టు చేసిన సిసిఎస్ పోలీసులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః క్యాటరింగ్ బాయ్స్ సప్లయర్ ముసుగులో అమాయకులను వేధిస్తున్న ఓ ఘరానా సైకో నిందితుడిని నగరానికి చెందిన సి.సి.ఎస్. పోలీసులు అరెస్టుచేసి అతనివద్దనుంచి వివో,గూగుల్ పిక్సల్–3 మొబైల్ ఫోన్,మూడు సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సి.సి.ఎస్. డి.సి.పి. ది. కవిత పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డి.సి.పి. శనివారం విలేకరులకు వెల్లడించారు. ఎ.పి. రాష్ట్రం అనంతపురంకు చెందిన వున్నూరు స్వామి (34) ప్రస్తుతం యూసుఫ్‌గూడలో నివసిస్తున్నాడు. ఇతను వాస్తవానికి క్యాటరింగ్ బాయ్స్ సప్లయర్‌గా పనిచేస్తున్నాడు. త న స్వార్థంకోసం ఇతను క్యాటరింగ్ బాయ్స్ సప్లయర్ ముసుగులో ఏకంగా ఎంతో మంది అమాయకులను వెంబడించి, తీవ్రంగా,మానసికంగా వేధింపులకు గురిచేసినట్లు హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనరేట్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో 11 క్రిమినల్ కేసులు నమోదు అయి,పోలీస్ వాంటెడ్ గా రికార్డులో ఉన్నట్లు డి.సి.పి. డి. కవిత తెలిపారు. ఇదిలా ఉండగా ఈనెల 6వ తేదిన సికింద్రాబాద్‌కు చెందిన ఫిర్యాదుదారుడు తన స్నేహితుడికి తన స్నేహితుడికి బోయిన్‌పల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో రిసెప్షన్ ఫంక్షన్ ఉందని, అందుకోసం గత 4రోజుల క్రితం జస్ట్ డయల్‌లో క్యాటరింగ్ బాయ్స్ సర్వీసెస్‌కోసం ప్రకటన చూడడమేగాక, వెంకట్ అనే వ్యక్తిని క్యాటరింగ్ ఏజెంట్‌ను సంప్రదించి,బాయ్స్ కావాలన్నాడు. అందుకు అతను ఒక్కో బాయ్స్‌కు రూ.550ల చొప్పున 13 మందిని ఫంక్షన్‌కు పంపించేందుకు అంగీకరించాడు. ఫంక్షన్ పూర్తి అయిన తర్వాత నిందితుడు రెండింతల డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. అందుకు ఫిర్యాదుదారుడు ఒప్పుకోకపోవడంతో, కోపంతో నిందితుడు అతని కుటుంబ సభ్యులకు ఫోన్లుచేసి,అసభ్యకరంగా దూర్భాషలా డడమేగాక, ఫెస్‌బుక్‌లో అసభ్యకరమైన కంటెంట్‌లుపెట్ట డమేగాక, ఫిర్యాదుదారుడి భార్య పేరు చిత్రాన్ని ఉపయోగించి, నకిలీ ఫెస్‌బుక్ ప్రోఫైల్‌నుకూడ సృష్టించాడన్నారు. నిందితులు వ్యభిచార వ్యాపారాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంతో ఫిర్యాదుదారు అతని కుటుంబ సభ్యుల కాంట్రాక్టు నెంబర్లను ఫెస్‌బుక్‌లో పంచుకోవడం,ఫిర్యా దుదారులకు గుర్తు తెలియని వ్యక్తులనుంచి నిరంతరం ఫోన్ కాల్స్ రావడం,వేధింపులనుకూడ ఎంతో ఏదుర్కొన్నారని డి.సి.పి. తెలిపారు. నిందితుడు తరచుగా ఫిర్యాదుదారికి ఫోన్లు చేయడమేగాక, అమీర్‌పేట్, మధురానగర్ మెట్రో స్టేషన్ల టాయిలెట్లలో ఫిర్యాదుదారుడి, అతని భార్య నెంబర్లను గోడలమీద కాల్ గర్ల్‌గా రాయడంతో, వారు మానసికంగా వేధింపులకు గురిఅయ్యారు. నిందితుడు మెట్రో స్టేషన్ల టాయిలెట్లలో రాసిన రాతలను వీడియో తీసి,ఫిర్యాదుదారుడికి పంపించి,అతని కుటుంబం అత్మాహత్య యత్నానికి పాల్పడేవిధంగా వేధించడం తో,చివరికి గత్యంతరంలేక ఫిర్యాదుదారుడు నేరుగా ఫిర్యాదు చేయడంతో, తమ పోలీసులు వలపన్ని నిందితుడిని శుక్రవారం అరెసు చేసి,శనివారం రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. డి. కవిత తెలిపారు. ఈ కేసును ఏ.సి.పి. శివ మారుతి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ కె. సైదులు టీమ్,ఎస్.ఐ.లు ఆర్.ప్రసేన్‌రెడ్డి, సాయి తేజశ్రీ,కానిస్టేబుళ్లు బి. నరేష్‌కుమార్,ఈ. విజయ్,బి. మణికంఠ,తిరులేష్‌లు చేధించారు. ఈ కేసును సి.సి.ఎస్. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నార

# ప్రజా ఆశీర్వాద యాత్ర విజయవంతం

కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13) :చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లో తాను చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర విజయవంతం అయిందని చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. యాత్ర చివరి రోజు సందర్భంగా శనివారం మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఆయన ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నామినేషన్ కు ముందు ప్రజలందరి ఆశీర్వాదం తీసుకోవడానికే శంషాబాద్ అమ్మపల్లి దేవాలయం నుండి యాత్రను చేపట్టానన్నారు. 26 మండలాలు 14 రోజులు,18 వందల కిలోమీటర్ల ఈ యాత్ర కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఆయన చెప్పారు. యాత్రలో భాగంగా గ్రామాలకు వెళ్లిన తనకు మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారన్నారు. వేలాది మంది స్వచ్ఛంధంగా తరలివచ్చి భారతీయ జనతా పార్టీలో చేరారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. మాజీ జడ్పీటీసీలు,ఎంపీటీసీలు,సర్పంచ్ లు బీజేపీలో చేరి మద్దతు తెలిపారని పేర్కొన్నారు, ప్రజలందరి ఆదరాభిమానాలను చూశాక తాను 3 లక్షల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి సీన్ లేదని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ బీఆర్ఎస్ తో కుమ్మక్కైందని తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ లబ్ధి పొందిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన, కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలే కాంగ్రెస్ పార్టీని గెలిపించాయని ఆయన చెప్పారు. కానీ లోక్ సభ ఎన్నికల్లో ఆ పరిస్థితి ఉండదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు కూడా ఈ సారి తన గెలుపు కోసం పని చేయడానికి సిద్ధమయ్యారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నేతలను వేధించిన రంజిత్ రెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై ఫైరయ్యారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. దీంతో వారంతా ఇప్పుడు రంజిత్ రెడ్డికి సహకరించడం లేదన్నారు. ఓటమి భయం పట్టుకోవడంతో రంజిత్ రెడ్డి కులాలు, మతాల పేరిట ఓట్లు అడుక్కుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో లో చేవెళ్ల లోక్ సభ సెగ్మెంట్ పరిధిలోని బీజేపీ ముఖ్యనాయకులు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు, నియోజకవర్గం కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి,యాత్ర ప్రముఖ్ ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి పాండు,పున్న భిక్షపతి, దేశ్యా నాయక్, లీలా రవి నాయక్, అమరేందర్ రెడ్డి,ఆనేగౌని అశోక్ గౌడ్,సాధ మల్లారెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, మల్లేష్, ప్రభాకర్, అమరేందర్ సాగర్,సత్యనారాయణ రెడ్డి,సత్తయ్య,నాయకులు పాల్గొన్నారు.

## వాసు వరగానికి అభినందనల వెల్లువ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 22 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వరగాని వాసు ఎన్నికైన సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వాసు మాట్లాడుతూ తనకు 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస రెడ్డికి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృాఎద్ధి కోసం, అలాగే మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేస్తున్న పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువుకు శక్తి వంచన లేకుండా తన శాయా శక్తులకు కృాఎషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అనంత చౌదరి శివ కుమార్ చందు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య



యాచారం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13); భువనగిరి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ ఈనెల 16న రానున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాచారం మండల పరిధిలో గునుగల్ లో ఆంజనేయులు ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ కార్యకర్తల విస్తృా ఎత సమావేశం జరుగుతుంది. ఉదయం 10 గంటలకు పార్టీ కార్యకర్తలు నాయకులు సరైన సమయానికి హాజరు కావాలని కోరారు.

## చేవెళ్ల సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ కార్యకర్తలు

### మీర్పేట్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డితోపాటు పలువురు నాయకులు




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 13): చలో చేవెళ్ల బహిరంగ సభకి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలువురు నాయకులు తరలి వెళ్లారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ శనివారం సాయంత్రం చేవెళ్లలో మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిర్వహిస్తున్న చేవెళ్ల బహిరంగ సభకు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ నుంచి దాదాపు భారీ ఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాధురి రమేష్, ఒంటేరు నరసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహిళలు కార్యకర్తలు అభిమానులు యువకులు ప్రజలు భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ముద్దగౌని దంపతులు

## కండువా కప్పి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీకిలోకి ఆహ్వానించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీలో చేరిన ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ బిఆర్‌ఎస్ అధినాయకుల వత్తిడితో పాటు వారి సూచన మేరకు వెనక్కి తగ్గి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వెన్నుదన్నుగా నిలిచి ప్రచారంలో పాల్గొని గెలిపించుకున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో తనకు అత్యంత సన్నిహితుడు అయిన మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి కోరిక మేరకు ముద్దగౌని దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూబ్లిహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ముద్దగౌని చేరిక సమయంలో వారి వెంట మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, మాజీ జిహెచ్‌ఎంసి కో ఆప్సన్ సభ్యురాలు మల్లారపు శాలినిలు ఉన్నారు. ముద్దగౌని తో పాటు పార్టీలో చేరిన వారిలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ కత్తుల రాంబాబు, జోగు రాములు, ముద్దగౌని రంజిత్‌గౌడ్, ముద్దగౌని మనీష్‌గౌడ్, వెంకటకృష్ణ, నగేష్‌గౌడ్, శంకర్, ఉషారాణి, చరణ్, సాయి తదితరులు ఉన్నారు.

# ఘనంగా డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు

## ముఖ్య అతిధిగా హాజరైన పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్, మేజర్ న్యూస్: డాక్టర్ భీం రావు అంబెడ్కర్ 133వ జయంతి వేడుకలు హుస్సనీయాలం లోని ఫ్రొబెల్ స్కూల్ లో ఘనంగా జరిగాయి, ఈ వేడుకలో బహదూర్పురా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పులిపాటి రాజేష్ కుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. తొలుత అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో, ఉపాధ్యాయులతో కలిసి పులిపాటి రాజేష్ కుమార్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంలో పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ మంత్రి, రాజ్యాంగ నిర్మాత భీం రావు అంబెడ్కర్ గారిని ప్రతి విద్యార్థి ఆదర్శనంగా తీసుకోవాలని కోరారు. అంటరానితనాన్ని నిర్మూలించడమె తన లక్ష్యం అని ఎన్నో పోరాటాలు చేసారని స్మరించుకున్నారు. ఈ వేడుకలలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి వెల్లువెత్తుతున్న చేరికలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు కావలి చెన్నయ్య, సురేందర్ రెడ్డి వారి మిత్రబృందం 500 మందితో శనివారం నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కేఎం. ప్రతాప్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు కెపి విశాల్, డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుద్వారలోఘనంగా విశాఖి ఉత్సవాలు : ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే తలసాని



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్: అమీర్ పేట్ గురుద్వారా సాహెబ్ ప్రభంధక్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అమీర్ పేట్ గురు గోవింద్ సింగ్ మైదానం లో 325 వ ఖల్సా సాజన్ దివస్ (వైశాఖి) వేడుకల్లో సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారితో కలిసి పాల్గొన్నారు. సిక్కు మతస్తుల సేవా తత్పరతను, విశిష్ట సంస్కృతిని వారు ఈ సందర్భంగా కొనియాడారు. నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి సిక్కు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిని పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్ లు అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు



# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా తాను ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అదే విదంగా వివిధ శుభ కార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## మాదాపూర్‌లో గంజాయిని సీజ్ చేసిన మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలిలోని ఏపీహెచ్బీ కాలనీలో అమ్మకానికి ఉంచిన గంజాయిని మాదా పూర్ ఎస్వోటీ పోలీసులు సీజ్చేశారు. గంజాయి అమ్ముతున్న యువకుడిని అరెస్టు చేశారు. అతని నుంచి 250 గ్రాముల మత్తుమందు, సెల్ఫోన్ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి అమ్మకానికి సిద్ధం చేశాడని చెప్పారు. నిందితుడిని బసవ రాజప్ప ప్రమోద్గా గుర్తించారు. గంజాయిని దూల్పేట నుంచి సేకరించాడని, దానిని చిన్న ప్యాకెట్లుగా చేసి కూలీలకు విక్రయిస్తున్నాడని చెప్పారు.

## అమ్మవారి ఆశీస్సులతో సకల శుభాలు : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : అమ్మవారి ఆశీస్సులతో సకల శుభాలు కలుగుతాయ, ఆ తల్లి చల్లని చూపుతో ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆకాంక్షించారు. శనివారం 132జీడిమెట్ల డివిజన్ జయరాం నగర్ లోని మైసమ్మ పోచమ్మ దేవాలయ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై చండీ హోమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో అమ్మవార్ల ఆరాధన ప్రత్యేకమన్నారు. ఇంట్లో ఏ ఆపద వచ్చిన, శుభకార్యం చేపట్టిన ప్రజలంతా మొదట అమ్మవారినే కొలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జయరాం నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి మన్య హరి, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, దేవాలయ కమిటీ చైర్మన్ నర్సింహులు, సభ్యులు మన్నె నరేష్, ఉపేందర్, రమేష్, రాములు, నాయకులు ముద్దాపురం ప్రభాకర్ గౌడ్, సుధాకర్, కృష్ణ గౌడ్, జ్ఞానేశ్వర్, అరుణారెడ్డి, సమ్మయ్య నేత, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి : సీఎం రేవంత్ రెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మల్కాజ్గిరిలోలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగి,అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి మోయిజ్ కు సూచించారు. శనివారం ఎండి మోయిస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం మోయిజ్ మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అడ్డా అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించినటువంటి మల్కాజ్గిరి సీటుపై కాంగ్రెస్ జెండా ఎగరేసేంతవరకు నిద్రపోయేది లేదన్నారు. ఊహించని విధంగా సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మొయిజ్ ధీమా వ్యక్తం చేశారు.



## దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలి : రవికుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భారతదేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీని గెలిపించి మూడవసారి ప్రధాన నరేంద్ర మోడీ కావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ అన్నారు. హైదర్ నగర్ డివిజన్లో రవి కుమార్ యాదవ్ నేతృత్వంలో కాలనీలో తిరుగుతూ మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఈ దేశానికి మళ్ళీ మోడీ వస్తే ప్రపంచంలో నెంబర్ వన్ స్థానానికి వెళుతుందని ఓటర్లను కలుస్తూ భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని డివిజన్ నాయకులు కలసి పాదయాత్ర చేశారు. ఈసందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని తెలిపారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశం కోసం.. పిల్లల భవిష్యత్తు కోసం ఓటు వేయాలని సూచించారు. నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక దేశంలో ఉగ్రదాడులు లేవు.. మత ఘర్షణలు లేవు అన్నారు. కేసీఆర్ కుటుంబం మాత్రం పదేళ్లలో రాష్ట్రాన్ని లూటీ చేసిందని ఆరోపించారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ప్రజలు ఈసారి మోడీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని అని అన్నారు. అదేవిధంగా రంజిత్ రెడ్డి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలకు వెళ్తాడని తన వ్యాపారాల కోసమే పార్టీలు మారుతాడని చేవెళ్ల పార్లమెంటుకు పార్లమెంట్ మెంబర్ గా ఉండి ఒరగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. చేవెళ్లే పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్, కృష్ణంరాజు , రవీందర్ రావు, చారి , జిల్లా అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష ఓట్ల మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం : వీరు యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్లే పాం ్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో గెలువు ఖాయమని శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ యువ నాయకులు వీరు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి రవికుమార్ యాదవ్ పిలుపుమేరకు వీరు యాదవ్ హైదర్ నగర్ డివిజన్లో ఇంటింటికి తిరిగి భారతీయ జనతా పార్టీ కరపత్రాలు పంచుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వీరు యాదవ్ మాట్లాడుతూకరోనా వచ్చినప్పుడు మన ప్రాణాలు కాపాడిన మహానుభావుడు మోదీ అని.. కరోనా సమయంలో ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చారన్నారు. కరోనా సమయంలో ఈ రోజు వరకు ఉచిత బియ్యం ఇచ్చారని చెప్పారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘ్న బిజెపి ప్రభుత్వమే అన్నారు. ముస్లిం బిడ్డలకు మోదీ అండగా నిలిచి.. ట్రిపుల్ తలాక్ రద్దు చేశారని అంటూ ముస్లిం ఆడబిడ్డల మీద కత్తిలాగా ట్రిపుల్ తలాక్ ఉండేదన్నారు. మళ్లీ ముస్లిం మహిళలను ప్రమాదంలోకి నెట్టాలని కాంగ్రెస్ చూస్తోందని ఆయన ఆరోపించారు. 500 ఏళ్ల నుంచి రామ జన్మభూమి నిర్మాణం హిందువుల కలగా ఉండేదని.. మోదీ హయాంలోనే రామ మందిర నిర్మాణం సాకారం అయ్యిందన్నారు. ఎయిర్‌పోర్టులు, వ్యవసాయ రంగం, రైల్వే ఇలా ప్రతి రంగం అభివృద్ధి చెందిందన్నారు. చిన్న చిన్న వ్యాపారులు చేసుకునే వారికి మోడీ లోన్స్ ఇస్తున్నారని.. దేశాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి.. ప్రపంచంలో దేశ గౌరవాన్ని పెంచారని చెప్పారు. మూడో సారి మళ్లీ మోడీనే ప్రధాని కాబోతున్నారని స్పష్టం చేశారు.కాంగ్రెస్ అంటేనే వెన్నుపోటు పార్టీ అని తెలిపారు. దేశంలో స్థిరమైన పాలన కోసం బీజేపీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ఫ్యూలు, మతకలహాలే ఉంటాయని అన్నారు. దేశంలో కాంగ్రెస్ చేయని కుంభకోణం లేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

## బీఆర్ఎస్ జవహర్‌నగర్ కార్పోరేషన్ మహిళాధ్యక్షురాలిగా గున్న సంధ్యా



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః బీఆర్ఎస్ జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మహిళా అధ్యక్షురాలిగా అంబేద్కర్‌నగర్‌కు చెందిన గున్న సంధ్యా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో ప్రకటించారు. ఈమేరకు అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని గున్న సంధ్యా అందుకున్నారు. పార్టీ మహిళలు, కార్యకర్తలు అమెకు శాలువ కప్పిసన్మానించారు. తనపై నమ్మకం ఉంచి మహిళా అధ్యక్షురాలిగా నియమించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, నియోజకవర్గ ఇంచార్జి మహేందర్‌రెడ్డి, అధ్యక్షులు కొండల్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మహేష్‌గుప్త తదితరులకు గున్న సంధ్యా కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుగా భోజిరెడ్డి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సంఘసేవకులు, ఇటీవల బీజేపీ లో చేరిన కడిగారి భోజిరెడ్డి ని నియమిస్తూ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్ రావు ఆదేశాలు జరిజేశారు. దీనికి సంబంధించి అపాయింట్మెంట్ లెటర్ శనివారం అందజేశారు. భోజిరెడ్డి ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్ బాల్య మిత్రుడు గా అందరికి సుపరిచితులే, జూబ్లీహిల్స్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గా వ్యవహరించి ఖైరతాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ బలోపేతం అవ్వడానికి కృషి చేశారు. వివాద రహితుడిగా, ఆధ్యాత్మిక వేత్తగా, సంఘ సేవకులుగా పేరుగాంచిన భోజిరెడ్డి రెండు రోజుల క్రితం వారి అనుచరులు తో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు చింతల రామచంద్ర రెడ్డి సమక్షం లో బిజెపిలో చేరారు. తనకు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా అవకాశం కలిపించడానికి కృషి చేసిన చింతల రామచంద్ర రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్ రావు కి, ఇతర బీజేపీ శ్రేణులకు, జుబ్లీహిల్స్ బిజెపి నాయకులకు భోజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



కాప్రా, మేజర్ న్యూస్ : కాప్రా డివిజన్ చంద్రపూరి కాలనీ ఎక్స్ టెన్షన్ లో సీసీ కెమేరాల ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతూ దుకాణాలు, కార్యాలయాల వద్దే కాకుండా ఇంటి వద్ద, కాలనీ లలో కూడా సీసీ కెమెరాలను అమర్చుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ -కొత్త రామారావు,బిఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ ప్రెసెడెంట్ సంతోష్,జనరల్ సెక్రటరి శ్రీను పాల్గోన్నారు



కాప్రా, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి నియోజకవర్గం అభ్యర్థి ఈటల రాజేందర్ ని గెలిపించాలని కోరుతూ చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ లోని వివిధ కాలనీలో బస్తీలలో పార్టీ నాయకులు ఇంటికి ప్రచారం నిర్వహించారు. .ఈ సందర్భంగా కేంద్రంలో మరొకసారి నరేంద్ర మోడీ ప్రభుత్వమే వస్తుందని కేంద్రంలో మోడీ ఉంటేనే ఉంటేనే దేశం సుభిక్షంగా అభివృద్ధి పథంలో సాగుతుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డి. నాదం, రైల్వే బోర్డు సభ్యులు .లక్ష్మణ్ గౌడ, తాళ్ల ఆనంద్ గౌడ్ రేగొండ వెంకటేశ్వర్లు సహదే గౌడ్ గణేష్ గౌడ్ బ్రహ్మచారి రతన్ వురం వెంకటేశ్వర్లు వి రాంబాబు దయానంద్ రమేష్ చౌదరి మహిళా నాయకురాలు నాగమణి చంద్రకళ జ్యోతి రెడ్డి కళావతి దాత్రి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## చంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలో పర్యటించిన బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె.మాధవి లత

అబిడ్స్ జోన్,మేజర్ న్యూస్ః బి.జె.పి.హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి కె. మాధవి లత శనివారం చాంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మొదట బంగారు మైసమ్మ ఆలయంవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,బస్తీల్లో పాదయాత్ర చేసి,ఓటర్లను కల్సి వచ్చే లోక్‌సభ ఏన్నికల్లో బి.జె.పి. పార్టీ గుర్తుకే ఓటువేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె చంద్రాయణ్‌గుట్ట, ఉప్పుగూడ,లలితాబాగ్ డివిజన్లలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆమె స్థానికులనుద్దేశించి మాట్లాడుతూ వచ్చే ఏన్నికలు మజ్లీస్ పార్టీకి చివరి ఏన్నికలని,ఈ ఏన్నికల్లో మజ్లీస్ పార్టీకి ఓటమి తప్పదని ఆమె జోస్యం పలికారు.



# గాంధీనగర్‌లో ఘనంగా వేణుగోపాల స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ సౌత్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి దేవి - శ్రీ గణపతి స్వామి - శ్రీ వేణుగోపాల స్వామి వార్ల ఆలయ 5వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శనివారం ఆలయాన్ని సందర్శించి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కార్పోరేటర్‌ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు సామంతుల మల్లారెడ్డి, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డిపై పార్టీ ఫిరాయింపులకు పాల్పడే దానం నాగేందర్ విమర్శలు సిగ్గుచేటు

## : బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు.



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కేవలం ఎన్నికల సమయంలో ప్రత్యక్షమై... గెలిచిన తర్వాత ప్రజల తీర్పును అపహాస్యం చేస్తూ పార్టీల ఫిరాయింపులకు పాల్పడే దానం నాగేందర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారిపై విమర్శలు చేసే నైతిక అర్హత లేదు అని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు ఘాటుగా స్పందించారు. నమ్మిన సిద్ధాంతం, కాషాయ జెండా కోసం పని చేసే కిషన్ రెడ్డి గారిపై దానం నాగేందర్ విమర్శలు సిగ్గుచేటు గా వుందని , అంబర్ పేటలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన నాగేందర్ బీజేపీ కిషన్ రెడ్డి గారిపై చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని గౌతం రావు అన్నారు. పార్లమెంటులో ఆమోదించిన ఆర్టికల్ 370 రద్దు, సీఏఏ, ట్రిపుల్ తలాక్ రద్దు, మహిళా రిజర్వేషన్ బిల్లు చర్చ సందర్భంగా క్రియాశీల పాత్ర పోషించిన విషయం సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గ ప్రజలకు తెలుసనీ , వ్యక్తిగత స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారే దానం నాగేందర్ విమర్శలు రాజకీయ దివాలాకోరుతనం, రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ప్రజల సమస్యలు ఏనాడు పట్టించుకోకుండా విచ్చలవిడిగా అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమాలకు, దాడులకు పాల్పడే వారికి ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెప్పడం ఖాయమని, దానం నాగేందర్ చరిత్ర సికింద్రాబాద్ ప్రజలకు తెలుసునని, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదనీ. ఇది తెలుసుకునే నాగేందర్ రాజకీయ దిగజారుడు తనానికి పాల్పడుతున్నారనీ డా . గౌతమ్ రావు ఆరోపించారు.

# హస్తం గూటికి చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ వడ్ల నగాచారి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మాజీ సర్పంచ్ వడ్ల నగాచారి బిఆర్ఎస్ పార్టీకి వీడ్కోలు చెప్పి, ఆదర్శవంతమైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నిస్వార్థ సేవ, వేగవంతమైన అభివృాఎద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్చార్జి కొలన్ హన్మంత రెడ్డి అధ్యక్షతలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎం.సి కాంగ్రెస్ డివిజన్ ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్ట్ చేసిన మాదాపూర్ పోలీసులు



మాదాపూర్,మేజర్ న్యూస్ : ఐపీఎల్ సీజన్ వేళ బెట్టింగ్ నిర్వహిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నా.. కొందమంది బుద్ది మాత్రం మార్చుకోట్లేదు బెట్టింగ్ బాబులు చెలరేగిపోతున్నారు. ఎక్కడ సందు దొరికితే అక్కడ దుకాణం పెడుతున్నారు. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను శనివారం ఎస్ ఓ టి సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి దగ్గర నుంచి ఐదు స్మార్ట్ ఫోన్లు, నాలుగు బ్యాంక్ అకౌంట్లలో లక్షా 84వేల 398 నగదు స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ ఎస్ ఓ టి టీం, గచ్చిబౌలి పీఎస్ పోలీసులు కలిసి విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం దాడులు నిర్వహించారు.గచ్చిబౌలి పరిధిలోని సిల్వర్ కీ ఓయో లాడ్జ్ రూం నెంబర్ 401పై రైడ్ చేసి ఇద్దరు బూకీలను మరో ముగ్గురు పంటర్లను అదుపులోకి తీసుకున్నారు. వారు 666 ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. బెట్టింగ్ నిర్వహిస్తున్న జీతు శర్మ, మాడిశెట్టి అజయ్ లు తప్పించుకున్నారు.- గచ్చిబౌలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## తప్పిపోయిన బాలుడిని గంట వ్యవధిలో ఛేదించి

# తల్లిదండ్రుల వద్దకు చేర్చిన సైబరాబాద్ పోలీసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఆడుకుంటూ ఇంటి వద్ద నుంచి తప్పిపోయిన బాలుడిని గంట వ్యవధిలో తిరిగి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం 1 గంటల సమయంలో మూడున్నర వయస్సు ఉన్న ఒక బాబు, హరీశ్వ కొండాపూర్ లోని ఇంటి నుండి బయటకు . వెళ్లి సమీపంలో వైట్ ఫీల్డ్ రోడ్డులో అయోమయంగా తిరుగుతుండగా, అదే సమయము లో అటుగా వెళుతున్న రాజశేఖర్ అనే వ్యక్తి బాలుడిని గమనించి వివరాలు అడగగా తాను తప్పిపోయానని వివరాలు సరిగ్గా చెప్పలేకపోయాడు. రోదిస్తున్న ఆ బాలుడిని మాదాపూర్ డిసిపి ఆఫీసుకు తీసుకు వెళ్లి అప్పగించారు.మాదాపూర్ డిసిపి డాక్టర్ జి వినీత్, ఐపీఎస్., సూచనల మేరకు.. మాదాపూర్ ఇన్ స్పెక్టర్ జి. మల్లేష్ మరియు సిబ్బంది తప్పిపోయిన బాలుడి తల్లితండ్రుల వివరాలు సేకరించి, గంట వ్యవధిలో బాలుడిని వారికి తల్లిదండ్రులకు అప్పగించారు. వెంటనే బాలుడిని, పోలీసుల దగ్గరకు చేర్చిన రాజశేఖర్ ని మాదాపూర్ డీసీపీ అభినదించారు.

# వనస్థలిపురం రంజాన్ వేడుకల్లో కొండల్‌రెడ్డి

## పండుగకు ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు మక్సూద్ అలీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరంజాన్ పర్వదినం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం మైనార్టీ సెల్ నాయకులు మక్సూద్ అలీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్సూద్ అలీ నివాసమైన వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జహంగీర్‌నగర్ కాలనీకి విచ్చేసిన కొండల్‌రెడ్డి మక్సూద్ అలీ ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మక్సూద్ అలీ కొండల్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. మక్సూద్‌అలీతో పాటు పెద్ద ఎత్తున చేరుకున్న ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కొండల్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉంటు పండుగలు జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ సంస్కృతి ఎల్లప్పుడు కొన సాగాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్సూద్ అలీ మాట్లాడుతూ పండుగను పురస్కరించుకొని ఆహ్వానించిన వెంటనే తన ఇంటికి వచ్చి పండుగ వేడుకల్లో పాల్గొనగం సంతోషదాయకంగా ఉందని ఆహ్వానం మేరకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు కొండల్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మయాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

### వర్గల్ సరస్వతి అమ్మవారు దర్శనం మహా మహిమాన్వితంగా ఉంది

### డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వర్గల్లో కొలువై ఉన్న శ్రీ విద్యా సరస్వతి అమ్మవారి దర్శనం మహా మహిమాన్వితంగా ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృాఎష్ణమోహన్ రావు అన్నారు అమ్మవారి ప్రసన్న వదనంతో దేదీప్యమానంగా దర్శనమిచ్చిందని ఆయన పేర్కొన్నారు. శనివారం నాడు ఆయన శ్రీ విద్యా సరస్వతి శనీశ్వర ఆలయాల ప్రాంగణమును సందర్శించారు. ఆలయ మేనేజర్ రఘు పవన్, దగ్గర ఉండి డాక్టర్ వకుళాభరణం చేత ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు ప్రాంగణంలో కొలువైయున్న సుబ్రహ్మణ్యస్వామి, శనీశ్వర ఆలయాలలో కూడా ఆయన పూజలు నిర్వహించారు.

# వైభవంగా రాములోరి పెళ్లికి పందిరి రాట



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మంచి ముహూర్తం చూసి పెళ్లి పనులకు శ్రీకారం చుట్టడానికి పందిరిరాట వేస్తారు. ఈ సందర్భంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పెళ్లి జరగాలని శనివారం హరితవనం కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ హరితోనం కాలనీలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో భాగంగా కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు సమక్షంలో పందిరి రాట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హరితవనం కాలనీ, కెఆర్సిఆర్ కాలనీ నుండి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై జయప్రదం చేసారు.


## మాదాపూర్‌లో బాబాయ్ హోటల్ ప్రారంభం





హైదరాబాద్ మేజర్ న్యూస్ : బాబాయి హోటల్ హృాఎదయాన్ని పంచే అటువంటి ప్రదేశం, టాలీవుడ్ నటుడు కిరణ్ అబ్బవరం తో పాటు బాబాయ్ హోటల్ మేనేజ్మెంట్ కేవీ దినేష్ రెడ్డి మరియు శ్రేష్ఠ రెడ్డి కలసి హైదరాబాద్ లోని మాదాపూర్ మెట్రో పిల్లర్ సీ1766 నందు ప్రారంభించారు. అన్ని భౌగోళిక ప్రాంతాలలో ఆహారం పట్ల ప్రేమ సార్వజనీనమైనది. మనం రుచికరమైన పదార్థాలు మరియు మంచి ఆహారాన్ని తినడానికి ఇష్టపడతాము. ప్రతి వ్యక్తి తమకు ఇష్టమైన ఆహారం తిన్నప్పుడు శారీరకంగా మరియు మానసికంగా మరింత సంతృాప్తి చెందడం సర్వసాధారణం. అయితే, అది కాకపోతే, ఆహారం ఆకలిని తీర్చడానికి శరీరానికి ఆహారం ఇస్తుంది, కానీ చాలా అరుదుగా హృాఎదయాన్ని సానుకూల భావోద్వేగాలను ప్రభావితం చేస్తుంది అని నటుడు కిరణ్ అన్నారు. గత 8 దశాబ్దాలుగా, బాబాయ్ హోటల్ రుచికరమైన ఆహారాన్ని అందిస్తోంది మరియు ఇది ఆహారపదార్థాలు, దోస, ఇడ్లీ, వడ, ఉప్మా మొదలైన వాటికి ప్రసిద్ధి చెందింది తరచుగా కొబ్బరి చట్నీ మరియు సాంబార్‌తో వడ్డిస్తారు. ఈ వంటలలో ప్రతి ఒక్కటి ప్రత్యేకమైన రుచిని అందిస్తాయి. దక్షిణ భారత వంటకాలు, రుచులు మరియు అల్లికల సమతుల్యతతో మీకు మరింత కావాలనుకునేలా చేస్తుంది. అని కేవీ దినేష్ రెడ్డి మరియు శ్రేష్ఠ రెడ్డి తెలిపారు.

## సితార్ ఫర్ మెంటల్ హెల్త్ టూర్‌లో హీలింగ్ మ్యూజికల్ జర్నీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : సుప్రసిద్ధ సితార్ వాద్యకారుడు, మ్యూజిక్ ప్రొడ్యూసర్ మరియు మానసిక ఆరోగ్య ప్రచారకర్త రిషబ్ రిఖిరామ్ శర్మ , తమ అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'సితార్ ఫర్ మెంటల్ హెల్త్' టూర్ ను ప్రకటించారు, ఈ వేసవిలో భారతదేశం అంతటా ప్రేక్షకులను ఆకర్షించడానికి ఆయన సిద్ధమయ్యారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన హైదరాబాద్‌లోని 14 ఏప్రిల్ 2024న డిస్ట్రిక్ట్ 150, హైదరాబాద్‌లో మధ్యాహ్నం 02.00 మరియు సాయంత్రం 07.00 గంటలకు వరకూ షెడ్యూల్ చేయబడింది. సితార్ ఫర్ మెంటల్ హెల్త్ షో ను హెచ్ ఎస్ బి సి ఇండియా సగర్వంగా సమర్పిస్తోంది. సితార్ ఫర్ మెంటల్ హెల్త్' ప్రదర్శనకు హాజరైన వారందరికీ అసాధారణమైన మరియు సుసంపన్నమైన అనుభవాన్ని అందిస్తుందనే వాగ్దానం చేస్తుంది. రిషబ్ రిఖిరామ్ శర్మ యొక్క సితార్ పాండిత్యం, మానసిక ఆరోగ్యం మరియు మైండ్ ఫుల్నెస్ పై ఆయన లోతైన అవగాహన, సాంప్రదాయ వినోదం యొక్క సరిహద్దులను అధిగమించింది. రిషబ్ తన సంగీతం ద్వారా, శ్రోతలు విశ్రాంతి అనుభవాలను , ఓదార్పుని పొందగల ఒక మహోన్నత ప్రాంగణాన్ని సృాఎష్టిస్తారు. ఈ పర్యటన రిషబ్ కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, అతను భారతదేశం అంతటా పలు నగరాలకు సాంప్రదాయ భారతీయ శాస్త్రీయ సంగీతం మరియు సమకాలీన మైండ్‌ఫుల్‌నెస్ అభ్యాసాల యొక్క ప్రత్యేకమైన సమ్మేళనాన్ని తీసుకురానున్నారు. ఇది ఆయనకు అతిపెద్ద పర్యటన. రెండు నెలల వ్యవధిలో, చెన్నై, జైపూర్, గోవా, ముంబై, పూణె, అహ్మదాబాద్, కోల్‌కతా, చండీగఢ్, బెంగళూరు మరియు ఢిల్లీ వంటి నగరాలలో రిషబ్ అలరించారు, ఆత్మతో ప్రతిధ్వనించేలా ఆహ్లాదకరమైన స్వరాలు మరియు భావోద్వేగాలను మిళితం చేశారు. సితార్ ఫర్ మెంటల్ హెల్త్' కేవలం కచేరీ కాదు; ఇది ధ్వని యొక్క సరిహద్దులను అధిగమించి , మానవ మనస్సు యొక్క లోతులలోకి చేరే పరివర్తన ప్రయాణం. శబ్ద మరియు శక్తి ఔషధం యొక్క పురాతన పద్ధతులలో పాతుకుపోయిన రిషబ్ సంగీతం ఆత్మపరిశీలన, అనుసంధానం మరియు వైద్యం కోసం ఒక మార్గంగా మారింది. ప్రతి స్వరం, ప్రతి లయ, గాఢమైన ప్రతిబింబం మరియు అంతర్గత శాంతి యొక్క స్థితిని రేకెత్తించడానికి సూక్ష్మంగా రూపొందించబడింది. ఈ 90 నిమిషాల ప్రయాణం, తబలా మరియు పఖావాజ్ వంటి లోతైన పెర్కస్సివ్ సాంప్రదాయ భారతీయ వాయిద్యాల ప్రతిధ్వని టోన్‌ల ద్వారా మెరుగుపరచబడి ఇంద్రియ ఆనందాన్ని అందిస్తుంది. మన మనస్సు మరియు ఆత్మ ఆరోగ్యం కోసం ప్రచారం చేస్తూ, భారతదేశం యొక్క గొప్ప సాంస్కృాఎతిక వారసత్వాన్ని జరుపుకుంటున్న వేళ, ఈ అసాధారణ సంగీత ఒడిస్సీలో మాతో చేరండి.

## గీతం స్కాలర్ గొల్లపల్లి శంకర్‌కు పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ హైదరాబాద్ లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి గొల్లపల్లి శంకర్ డాక్టరేటు అర్హత సాధించారు. 'తాత్కాలిక మాగ్నెటో హైడ్రోడెనైమిక్స్ (ఎంహెచ్‌ఎ) ఎండిన ద్రవ ప్రవాహం సమస్యలు: పరిమిత మూలకం పద్ధతి (ఎఫ్ఎం)'పై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు నూర్గదర్శనం వహిస్తున్న గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి శేరి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఐఐటీ ఖరగ్పూర్లోని గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ పీసీఎస్ ఎన్ మూర్తి దీనికి బాహ్య పరిశీలకుడిగా వ్యవహరించినట్టు తెలిపారు.గొల్లపల్లి శంకర్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్. వర్మ, స్కూల్ ఆఫ్ సెర్చ్ ఇన్చార్జి ప్రిన్సిపాల్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది. పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హైదరాబాద్ చార్టర్డ్ అకౌంటెంట్స్ సొసైటీ (హెచ్‌సిఎఎస్)లో ఎపియోన్ సెంటర్ మెగా హెల్త్ చెకప్



హైదరాబాద్, మేజర్ న్యూస్; హెచ్సిఎఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్లో శనివారం హెల్త్ ఈజ్ వెల్త్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్సిఎఎస్ అధ్యక్షులు లక్ష్మి నల్లమిల్లి, కార్యదర్శి అరవింద గరికపాటి, ఉపాధ్యక్షులు మురళీ గోనుగుంట హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ .మినల్ చంద్ర కన్సల్టెంట్ పెయిన్ ఫిజిషియన్మఎపియోన్ సహ వ్యవస్థాపకులు మాట్లాడుతూ నొప్పి నిర్వహణ అనేది భారతదేశం, యుఎ స్ ఎ యూరోపియన్ దేశాలలో సూపర్ స్పె షాలిటీ విభాగం. ఈ ప్రత్యేక వైద్య విభాగం యొక్క లక్ష్యం నొప్పిని జయిం చడ మని, సమాజాన్ని నొప్పి లేకుండా చేయడమని చెప్పారు. తద్వారా వారి గాయాల నుండి విశేషమైన ఉపశమనం పొందిన 50000 మంది రోగులు చికిత్స పొం దారు. మా సెర్నర్లో టెలికాలర్లు, అడ్మినిస్ట్రేటర్లు, వర్చువల్ రియాలిటీ విభాగం , అర్హత కలిగిన వైద్య సిబ్బందితో కూడిన 52 మంది అద్భుతమైన సిబ్బంది ఉన్నారు.

## బూత్ కమిటీల ఇన్చార్జిలను మార్చాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి
- సీఎంను రేవంత్ రెడ్డిని కలిసిన జంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): చేవెళ్లే పార్లమెంట్ నియోజకవర్గంలో బూత్ కమిటీ ఇన్చార్జిలను మార్చాలని టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విన్నవించారు. శనివారం సీఎం రేవంత్ ను కందుకూరు మండలంలోని 26 గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బూత్ కమిటీ ఇన్చార్జిలను ప్రభుత్వ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి సూచన మేరకు రెండు మండలాలు రెండు కార్పొరేషన్లకు ఆయా పరిధిలోని నాయకులను ఇన్చార్జిలుగా నియమించాలని సూచించడం జరిగిందని తెలిపారు. దానికి విరుద్ధంగా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి స్థానికంగా ఉన్న పరిస్థితులను అర్థం చేసుకోలేని నాయకులను ఇంచార్జి లుగా నియమించారని వివరించారు. స్థానిక నాయకులని ఇంచార్జి లుగా నియమించాలని కోరారు. దీనికి సీఎం స్పందిస్తూ రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీ గెలిపించాలని సూచించారు.

## చేవెళ్ల సభకు తరలిన కూకట్‌పల్లి బిఆర్ఎస్ నేతలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నేతలు శనివారం చేవెళ్ల లో తలపెట్టిన సమావేశానికి భారీగా తరలి వెళ్లారు. మే నెల జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం చేవెళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా ఏర్పాటు చేసిన సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపు మేరకు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఏ.లక్ష్మీనారాయణ, పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మొగుళ్ల కనకా రెడ్డి, కొండూరు యాదగిరి, రాజు రెడ్డి, శోభా రెడ్డి ,టీ. పద్మ, కె.పద్మ తదితరులు భారీగా తరలి వెళ్లారు

## నేడు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రక్షణకై రాష్ట్రస్థాయి సదస్సు

### అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆప్ నేతల నిర్వహణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రధాని మోదీ ప్రభుత్వ విభజన, విధ్వంసకర చర్యలతో ప్రమాదంలో పడ్డ భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రక్షణకై రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 న ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర స్థాయి సదస్సు బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో నిర్వహిస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో కష్టపడి నిర్మించిన ప్రజాస్వామిక సంస్థలను రాజకీయ అస్త్రాలుగా బీజేపీ వాడుకుంటుందని, రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు పన్నితూ, ప్రతిపక్ష పార్టీలు, స్వతంత్ర మీడియా సంస్థలు, వ్యక్తిగత జర్నలిస్టులు, పౌర సమాజ సమూహాల వాక్ స్వాతంత్ర్యాన్ని మోడీ మరియు బిజెపి వేగవంతమైన అణచివేతకు పాల్పడుతూ దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా చేస్తుందని అయన పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ నియంతృాఎత్వ పాలనను వ్యతరేకిస్తు, రాజ్యాంగం మరియు ప్రజాస్వామ్య రక్షణకై ఈ సదస్సు నిర్వహిస్తున్నామని, మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఆర్థిక సంస్థ చైర్మన్ ఉబైదుల్లా కొత్వాల్, టిజెఎస్ అధ్యక్షులు ప్రో ఏం. కోదండరాం, ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి. పాపా రావు తదితరులు వక్తలుగా పాల్గొంటారని, భారత రాజ్యాంగ ప్రేమికులు, ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు అధిక సంఖ్యలో హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలనీ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి చేసారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కాల వ్యవధుల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై అధిక వడ్డీ

- ఎఫ్‌డిలపై సంవత్సరానికి 9.40% వరకు రాబడి
- సీనియర్ సిటిజన్లు సంవత్సరానికి 0.50%అదనపు వడ్డీ
- మహిళా డిపాజిటర్లు సంవత్సరానికి 0.10%అదనపు రాబడి

SHRIRAM Finance

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ , భారతదేశంలోని అతిపెద్ద రిటైల్ వివిధ మెచ్యూరిటీ కాల వ్యవధిలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 0.05 నుండి 0.20 వరకు పెంచింది. సవరించిన రేట్లు 9 ఏప్రిల్ 2024 నుండి అమలులోకి వస్తాయని ప్రకటించింది.డిపాజిట్/రెన్యువల్ సమయంలో 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెట్టుబడిదారులు సంవత్సరానికి 0.50% అదనపు వడ్డీని పొందుతారు, అయితే మహిళా పెట్టుబడిదారులు సంవత్సరానికి 0.10% అదనపు వడ్డీకి అర్హులు. అదనంగా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అన్ని రెన్యువల్స్ఐఐపై సంవత్సరానికి 0.25% అదనపు వడ్డీని అందిస్తుంది. ఎస్ ఎఫ్ ఎల్ యొక్క ఫిక్స్‌డ్ డిపాజిట్లు సి ఆర్ ఏ ద్వారా ఐ సి ఆర్ ఏ ఏ ఏ+(స్టేబుల్) మరియు ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ ద్వారా ఐ ఎన్ డి ఏ ఏ+/స్టేబుల్ రేటింగ్‌లను కలిగి ఉన్నాయి. డిపాజిట్లు రూ.1,000/- గుణిజాలలో చేయవచ్చు, కనీస మొత్తం రూ. 5,000/-. మెచ్యూరిటీ విలువ కోసం క్యుములేటివ్ డిపాజిట్లు రెన్యువల్ చేయబడతాయి.నాన్-క్యుములేటివ్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం, ఎస్ ఎఫ్ ఎల్ 12 నుండి 60 నెలల వరకు ఉండే నిబంధనలకు సంవత్సరానికి 7.85% నుండి 8.80% వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. అదే సమయంలో, క్యుములేటివ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ప్రభావవంతమైన దిగుబడి అదే కాల వ్యవధిలో సంవత్సరానికి 7.85% నుండి 10.50% పరిధిలోకి వస్తాయని సంస్థ తెలిపింది.

# బిజెపి నాయకులు చెప్పే నీతుల్లో నిజాలు ఉండవు

## విమర్శించిన మాజీ మంత్రి రవీంద్రనాయక్



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : అవినీతి రహిత పాలన అందిస్తామని గొప్పలు చెప్పే బిజెపి పార్టీ జీఎస్టి, టాక్స్ ఎగ్గొట్టిన కంపెనీల నుంచి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో బిజెపి పెద్ద మొత్తంలో నిధులను సేకరించిందని మాజీ మంత్రి, మాజీ ఎంపీ రవీందర్‌నాయక్ విమర్శలు చేశారు. బీజేపీ నాయకులు చెప్పేది కేవలం నీతులేనని, వారు చెప్పే మాటల్లో నిజం ఉండదని అన్నారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తాను నల్గొండ పార్లమెంటు స్థానాన్ని ఆశిస్తే ,తనను కాదని ఎస్టీ బిడ్డల్ని జైలు పాలు చేసిన వ్యక్తికి ఆ స్థానాన్ని కేటాయించి తమను బిజెపి అవమానించిందని ఆవేదన చెందారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేశామని గొప్పలు చెప్పే బిజెపి నాయకులు, భారత ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాధిపతి, రాజ్యాంగం, పార్లమెంట్ అధిపతైన రాష్ట్రపతిని పార్లమెంటు భవనం, రామ మందిరం ప్రారంభోత్సవాలకు ఆహ్వానించకుండ మొత్తం మహిళా లోకాన్నీ అవమానించారన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీలో గాని , కేంద్ర పార్టీలో గాని గిరిజనులకు, బంజారాలకు స్థానమెందుకు కల్పించలేదని ప్రశ్నించారు. దేశ భద్రతను, పౌరుల గోప్యతలను, హక్కులను కాపాడుటకు చర్యలు తీసుకోవలసిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ గానీ ఐబీ, ఇతర నిఘా ఏజెన్సీలు గానీ, గత కొన్ని సం.లుగా తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఫోన్ ట్యాపింగ్ పై ఎందుకు నిఘా పెట్టలేదని ప్రశ్నించారు. ముఖ్యంగా 2014 నుండి తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా 5 సం.లు ఉన్నప్పటికీ కేంద్ర నిఘా వర్గాలు కనీసం పట్టించుకోకుండా ఎంచేస్తున్నాయని ప్రశ్నించారు. గత 30/40 సం.లుగా గిరిజనుల ఏడున్నర శాతం రిజర్వేషన్లను ఇంత వరకు జనాభ పెరిగినప్పటికీ 12 శాతం వరకు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ప్రైవేటు సంస్థలలో ఎస్సి, ఎస్టి, బిసిలకు రిజర్వేషన్లు ఎందుకు కల్పించడం లేదని అన్నారు. ఈ సమావేశంలో ఈబీసీ జాతీయ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారం

## అభ్యర్థులు పట్నం సునీత మహేందర్ రెడ్డి, శ్రీ గణేష్





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునిత మహేందర్ రెడ్డి మరియు కంటోన్మెంట్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ్. ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ మరియు కంటోన్మెంట్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ... గాంధీనగర్, కాకాగుడా, లక్ష్మీ నగర్, సాకలిబస్తీ, లాల్ బజార్, శాస్త్రి నగర్, చిన్న కమెల, పెద్దమ్మ టెంపుల్, రసూల్ పుర, ఇందిరమ్మ నగర్, రీసాల బజార్, చింతల్ బస్తి, వడ్డెర బస్తి, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీ ఆధ్వర్యంలో చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభకు

# భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభకు శనివారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు,నాయకులు,కార్యకర్తలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ పిలువునిచ్చారు..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ గారికి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించ టానికి ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు .కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొం టుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుం టున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొ న్నారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ ,హమీద్ పటేల్ ,నార్నె శ్రీనివాసరావు , జూపల్లి సత్యనారాయణ, ఉప్పలపాటి శ్రీకాంత్ , మంజుల రఘునాథ్ రెడ్డి , రోజాదేవి రంగరావు , సింధు ఆదర్శ్ రెడ్డి ,,మాజీ కార్పొరేటర్ సాయి బాబా మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన

# హిమాయత్ నగర్ కార్పొరేటర్ దంపతులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలను తీర్చేందుకు, డివిజన్ ను ప్రగతి పదంలో నడిపించేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి, సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లు పేర్కొన్నారు. శనివారం జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్సి ల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. తనకు మిత్రుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధి కోసం పాటుప డతానని తెలిపారు. రేవంత్ రెడ్డి తో తనకు చిన్ననాటి నుంచి సాన్నిహి త్యం ఉండటం, తన చేతుల మీదుగా తాము కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసమే తాము పార్టీ మారాల్సి వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ విజయలక్ష్మి, ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, డివిజన్ నాయకులు మహేష్ కుమార్ ,జాకీ, హుస్సేన్ ,సీతారాంరెడ్డి ,పూర్ణచందర్, బి ఎం కే నాయుడు ,ప్రియ రాజ్, జైస్వాల్ అక్షిత, బంగోనీ శ్రీనివాస్ గౌడ్, సాయికుమార్, శేఖర్, జగదీష్ తదితరులు పార్టీలో చేరారు.

# శ్రీ చాకరిమెట్ల ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : నర్సాపూర్ లోని శ్రీ చాకరిమెట్ల ఆంజనేయ స్వామి వారిని శనివారం ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానికి, కాలపరీక్షకు అతీతంగా చిరకాలం జీవించే ఆంజనేయుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072